కంటి పరీక్షలు చేయించుకోవాలి

డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్

పెద్దకొత్తపల్లి: గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాలలో ప్రతి ఒక్కరు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. చిన్నకొత్తపల్లిలో శనివారం కంటి వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా వేసవిలో దోమలతో అనేక రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని, ప్రజలు దోమల నివారణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కరోనా వైరస్‌తో జలుబు, దగ్గు, జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నకొత్తపల్లి కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్

కొనసాగుతున్న 'కంటి వెలుగు'

కల్వకుర్తిరూరల్: మండలంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. రఘుపతిపేట, తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా కంటి పరీక్షలు చేస్తున్నారు. 487 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు.

తెలకపల్లి: కంటి వెలుగు శిబిరాన్ని డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. మండల పరిధిలోని చిన్నముద్దునూరులో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్లు, ఉచిత కంటి అద్దాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నముద్దునూరులో..

ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవితం

తెలకపల్లి: ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవితమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయాన్ని ఆయన సందర్శించారు. గ్రామానికి చెందిన కురుమ, సొంటి వంశస్తులు పట్టణంలో ఎల్లమ్మ, బీరప్ప పండుగలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు మన ఆచార సాంప్రదాయాలన్నారు. మన పూర్వీకులు ఆచార సాంప్రదాయాల ప్రకారం ప్రతి ఒక్కరికి కులదైవం ఉంటుందని, ఆయా కాలాలలో సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ పండుగలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు కాపాడేలా ఉన్నాయన్నారు. ఎల్లమ్మ దేవతకు 2 కిలోల వెండిని బహుకరిస్తానని, దేవాలయానికి రూ.8 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రమేష్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, ఆర్ కృష్ణయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సొంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

పేదలందరికీ వైద్యం అందిస్తాం

వెల్దండ: గ్రామాల్లోని నిరుపేద ప్రజలందరికీ ఉప్పల ట్రస్ట్ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ భూపతిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదు రోజులుగా ట్రస్ట్ ద్వారా మండలంలోని ఆయా గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈనెల 26న మండలంలోని అమ్మ పాదపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ఆంజనేయులు, పీఆర్‌టీ రాజయ్య, విజేందర్‌రెడ్డి, శశిపాల్‌రెడ్డి, రాఘవేందర్, పూరి రమేష్, బుచ్చిబాబు, లక్ష్మా రెడ్డి, రాఘవేందర్ ఉన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ భూపతిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్

క్లుప్తంగా

నేడు రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు

ఉప్పునుంతల: మండలంలోని మామిళ్లపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రాష్ట్రస్థాయిలో ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు చలమోల రామస్వామిగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ. 40 వేలు, ద్వితీయ బహుమతి రూ. 30వేలు, తృతీయ బహుమతి రూ. 20 వేలు, నాల్గో బహుమతి రూ.10 వేల నగదు అందజేయనున్నట్లు వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 9441841972 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



బిజినేపల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిదెల రాము అన్నారు. శనివారం మండలంలోని ఖానాపూర్, శాయిన్‌పల్లి గ్రామాల్లో బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త పని చేయాలని, ముందుగా గ్రామంలో ఉన్న యువతను చైతన్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల యువజన నాయకులు దాసర్ల వంశీ, శివకుమార్, సురేష్‌గౌడ్, అనిల్, మహేష్, రాంరెడ్డి, వంశీ పాల్గొన్నారు.

బీజేపీతోనే మహిళల అభివృద్ధి



కొల్లాపూర్: బీజేపీతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు రోజారమణి అన్నారు. మహిళా చైతన్యయాత్రలో భాగంగా శనివారం పట్టణంలోని 5వ వార్డులో పర్యటించి మహిళలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో రాజకీయంగా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్న నాయకుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. కుట్టు పరిశ్రమ ఏర్పాటుచేసి వంద కుటుంబాలకు జీవనాధారం కల్పించారన్నారు. కేవైఎఫ్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మహిళామోర్చా నాయకురాలు బద్దుల శిరేఖయాదవ్, కల్పనారెడ్డి, జ్యోతి, అఖిల, పల్లవి, మౌనిక ఉన్నారు.

'చలో కలెక్టరేట్'కు తరలిరండి

బిజినేపల్లి: పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఇబ్బందిగా మారిందని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13వ తేదీన చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలన్నారు. శనివారం పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. తమకు కనీసం వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెల్గొండ రాములు, బుద్దుల స్వామిరెడ్డి, వెంకటయ్య, మాసయ్య, బుచ్చన్న, పర్వతాలు, కొండయ్య, రామేశ్వరమ్మ, అంజనమ్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



పెంట్లవెల్లి: మండల పరిధిలోని మల్లేశ్వరంలో శనివారం ఎస్‌ఐ రామేశ్వరంరెడ్డి సర్పంచ్ తిరుపాటి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో తెలియని వారు ఫోన్, చాటింగ్ చేసిన మాట్లాడవద్దన్నారు. అలాగే తెలియని వారికి ఆధార్, అకౌంట్ నంబర్ అడిగితే ఇవ్వకూడదని చెప్పారు. అనుమానం వస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నారాయణ రెడ్డి, ఈశ్వరయ్య, పోలీస్ సిబ్బంది అరవింద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కోడేరు: మండల కేంద్రానికి చెందిన గొల్ల వెంకటయ్య తన వ్యవసాయ పొలంలో ఆవు మేత మేసుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ దాదాపు రూ.50వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



అచ్చంపేటలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కల్వకుర్తిలో నిరసన తెలియజేస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను శనివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ మాట్లాడుతూ మహిళలను కించపర్చడం సరైంది కాదన్నారు. బండి సంజయ్‌పై బీజేపీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీని బహిష్కరించాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, మనోహర్‌ప్రసాద్, తగురం శ్రీనివాసులు, లింగస్వామి పాల్గొన్నారు.

కవితపై కక్ష్య సాధింపు తగదు

కల్వకుర్తిరూరల్: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితపై కేంద్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు దిగడం తగదని జాగృతి జిల్లా కన్వీనర్ పావని, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం కాపాడేందుకు ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు. నోటీసుల పేరుతో అరెస్టు చేయాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రమాదేవి, రేఖ, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



లింగాల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ పల్లె నిరంజన్ కుమారుడు పల్లె బాలయ్య ఆర్థిక సమస్యలతో ఈనెల 4న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీలో చురుకుగా పని చేసే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడడం దురదృష్టకరమని అన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడు, నాయకులు వెంకటయ్య, ఇందిరమ్మ ఉన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రానికి చెందిన కేతేపల్లి శాంతమ్మకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో చెక్కును మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో దండు నర్సింహ, ఎల్లయ్య, శేఖర్, వెంకటయ్య, మల్లయ్యలు పాల్గొన్నారు.

ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రైవేట్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు యాజమాన్యం హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, ఇలాంటి కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. రామకృష్ణ శనివారం డిమాండ్ చేశారు. ఈనెల 15 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్కాలర్‌షిప్ రాని విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా పేద విద్యార్థులను అటెండెన్స్ ఫీజు పేరు చెప్పి భారం మోపుతూ హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు.

పౌష్టికాహారం తప్పనిసరి



తాడూరు: మండలంలోని బలాన్‌పల్లిలో ఏఎన్‌ఎం అనురాధ ఆధ్వర్యంలో బాలింతలు, విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నెల అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. బాలింతలు ఆరోగ్యంపై వైద్యులు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించి పిల్లల ఎదుగుదలకు అవసరమైన చొరవ చూపాలన్నారు. పౌష్టికాహారం ద్వారానే పిల్లలు బలంగా ఎదుగుతారని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు యాదమ్మ, విజయమ్మ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి దాతల విరాళం

వెల్దండ: మండలంలోని రాఘయపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న పోషమ్మ దేవాలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి రూ.2.50లక్షల విరాళంను దేవాలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయానికి ఫౌండేషన్ వారు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. అదే విధంగా కొండల్‌యాదవ్ రూ.11వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చాలు, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామచంద్రయ్య, రాములు, నరసింహ, బుచ్చిరెడ్డి, చాంద్‌పాషా, సాయిలు తదితరులు ఉన్నారు.



నగదు అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ సభ్యులు

దేవాలయానికి రూ.1.4లక్షల విరాళం

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్‌తండాలో హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా దేవాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ఏర్పాటును శనివారం చెక్కును తండా వాసులకు అందజేశారు. ఐక్యత చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తండా వాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని వరప్రసాద్‌రెడ్డి తెలిపారు.

మమ్మురంగా సీసీ రోడ్ల పనులు



మేడిపూర్‌లో ప్రారంభమైన సీసీ రోడ్డు పనులు

తాడూరు: మండలంలోని అల్లాపూర్, మేడిపూర్ గ్రామాలలో ఉపాధి హామీ ద్వారా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా చేపట్టారు. అల్లాపూర్‌కి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్రామరెడ్డి చొరవతో పనులను ముమ్మరం చేశారు. మేడిపూర్‌లో మంజూరైన రూ.20 లక్షల నిధులతో పనులను చేపట్టారు. మేడిపూర్ సర్పంచ్ ప్రవీణమ్మ, అల్లాపూర్ సర్పంచ్ నిరంజన్ పనులను ప్రారంభించారు. అదే విధంగా పనులు నాణ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

లింగాల: మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో సీసీ రోడ్డు పనులను శనివారం సర్పంచు కోనేటి తిర్పతయ్య ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన నిధులతో మార్కెట్ రోడ్డులో సీసీ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. మార్కెట్ రోడ్డు మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలంలో ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడేవారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మాకం తిర్పతయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటగిరి, డైరెక్టర్ శంకర్‌నాయక్, వార్డు సభ్యులు రామకృష్ణ, నాయకులు మల్లేష్, వీరస్వామి, చిన్నా, ప్రణయ్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

తిర్నకల్‌తండాలో భూమి పూజ

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్ తండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం సర్పంచ్ సాల్కి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటయిన తర్నికల్ తండా గ్రామపంచాయతీలో అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సోమ్లానాయక్, భీమ్లానాయక్ పాల్గొన్నారు.



భూమి పూజలో సర్పంచ్

మహిళలకు చట్టాలపై అవగాహన

బిజినేపల్లి: మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని తిమ్మాజీపేట పోలీసులు అన్నారు. ఈ మేరకు శనివారం ఇప్పలపల్లిలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ పోలీసింగ్‌పై అవగాహన కల్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1098, 100, మహిళలపై జరిగే నేరాలు, వాటిని ఎదుర్కొనే మార్గాలను వివరించారు. అంతేకాక సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఖాదర్ మైనుద్దీన్, బాలస్వామి, శరత్‌గౌడ్, రాఘవేందర్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఆహ్లాదకరంగా పల్లెప్రకృతి వనాలు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగిస్తున్నాయి. ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు తమ సొంత నిధులు ఉపయోగించి ఆహ్లాదాన్నిచ్చే మొక్కలతో పాటు ఔషధ మొక్కలను పల్లెప్రకృతి వనాల్లో నాటించి వాటిని సంరక్షించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో ఏపుగా పెరిగి ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగిస్తున్నాయని ఎంపీఓ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు మేడిపూర్, అల్లాపూర్, అంతారం, పాపగల్లు, ఇంద్రకల్, యత్మతాపూర్, లచ్చిరాంతండా, చర్ల ఇటిక్యాల, తిర్మలాపురం ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో మొక్కలు ఏపుగా పెరిగి గ్రామాలలో ఆనందాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.



మేడిపూర్‌లో ఏపుగా పెరిగిన మొక్కలు

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



తెలకపల్లిలో కార్యకర్తలను కలిసిన కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పర్వత్‌రెడ్డి

కందనూలు: ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ శాసనమండలికి జరిగే ఎన్నికలలో ఉపాధ్యాయ అధ్యాపక అభ్యర్థి భుజంగరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్‌రెడ్డి, ఉపాధ్యాయులను కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం భవన్‌లో యూటీఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మురళి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి కొంగరి రమేష్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, సురేష్ బాబు, బాలస్వామి, శేఖర్ కరుణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు వెంకటస్వామి, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్త విజయ్‌కుమార్‌ను గెలిపించాలి

విద్యావేత్త విజయ్‌కుమార్‌కు మొదటి ప్రాధన్యత ఓటు వేసి అత్యాధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర భాషోపధ్యాయ సంఘం సంస్థ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శేఖర్‌లు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఎమ్మెల్సీ పర్యటన

తెలకపల్లి: ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కుమారుడు కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి శనివారం రాత్రి మండల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఆయన వెంట నాయకులు బుచ్చారెడ్డి తదితరులు ఉన్నారు.

వరిపైరుకు ఎర్రతెగులు

- ఎండుదశకు చేరిన వంట
- ఆందోళన చెందుతున్న రైతులు

పెద్దకొత్తపల్లి: యాసంగిలో సాగు చేసిన వరిపైరుకు ఎర్ర తెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో కేఎల్‌ఐ నీటితో పాటు చెరువులు, కుంటలు, బోర్లు, బావుల కింద 9,851 ఎకరాలలో యాసంగిలో వరి సాగు చేశారు. వరి పైరు నాటినప్పటి నుంచి తెగుళ్లు సోకి పైరు ఎదగకుండా ఉండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల ఎర్ర తెగులు సోకడంతో వరి పైరు ఎర్రగా మారి కుళ్లిపోతుంది. దీంతో పాటు దోమ తెగులు సోకడంతో పంట పూర్తిగా ఎండుదశకు చేరుకుంది. ఈ తెగుళ్ల నివారణ కోసం మండల వ్యవసాయాధికారి రమేష్ కార్బన్‌డిజం, మాంకోజల్ ఫౌడర్‌ను ఎకరాకు అరకిలోను నీటిలో కలిపి పిచికారీ చేస్తే ఎర్ర తెగులు నివారించవచ్చని తెలిపారు. వరిపైరుకు దోమ సోకితే ఎకరాకు చీతా మందును 200 ఎంఎల్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. చిరుపొట్ట దశలో ఉంటే రైతులు మందులను పిచికారీ చేయవద్దని సూచించారు. రైతులు వరిపైరుకు నీటిని తడుల విధంగా అందించి తెగుళ్లను నివారించుకోవాలని సూచించారు. యూరియాను అధికంగా వాడితే చీడపీడలు అధికం అవుతాయన్నారు. రైతులు కాంప్లెక్స్ ఎరువులు, ఇతర ఎరువులు వ్యవసాయాధికారుల సూచనల మేరకే వేసుకోవాలని ఆయన అన్నారు.



ఎర్ర తెగులు సోకిన వరి



దేవల్‌తిరుమలాపూర్‌లో ఎర్ర తెగులు సోకిన వరి పైరు